## క్లుప్తంగా

### ఓటరు జాబితా ప్రదర్శన

నెల్లికుదురు/తొర్రూరు: గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో మండలంలోని వివిధ గ్రామాలల్లో ఓటరు జాబితాను ప్రదర్శించినట్లు ఎంపీడీఓలు సింగారపు కుమార్, వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు. జాబితాలో ఏమైన అభ్యంతరాలు ఉంటే ఈనెల 29న ఎంపీడీఓ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని కోరారు. ప్రకటించిన ఓటరు జాబితాపై ఈనెల 30న ఎంపీడీఓ కార్యాలయంలో గుర్తింపు పొందిన పార్టీల నాయకులకు సమావేశం ఏర్పాటు చేశామని, తప్పక హాజరుకావాలని కోరారు.

### విద్యుత్ అమరులకు నివాళి



సాక్షి నెట్‌వర్క్: సీపీఎం, సీపీఐ, సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్, న్యూడెమోక్రసీ పార్టీలు వేర్వేరుగా గురువారం విద్యుత్ అమర వీరుల సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్ బిల్లులను తగ్గించాలని అసెంబ్లీ ముట్టడికి వచ్చిన ప్రజలపై పోలీసులతో జరిపించిన కాల్పుల్లో మృతి చెందిన అమరులకు నివాళులర్పించారు.

### నిబద్ధతతో సేవలందించాలి

మహబూబాబాద్ రూరల్: పదోన్నతి పొందిన పోలీసు అధికారులు, సిబ్బంది మరింత నిబద్ధత, సమర్థతతో ప్రజలకు సేవలందించాలని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ సూచించారు. హెడ్ కానిస్టేబుళ్లు పదోన్నతి పొందిన వారు గురువారం ఎస్పీని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

### మునిగిన పంటపొలాలు



కురవి: గత రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు గురువారం సీరోలు-చింతపల్లి శివారు పెద్దలాల్ తండాల మధ్య రహదారిపై ఉన్న కల్వర్టుపై మొండివాగు ఉధృతంగా వరదనీరు ప్రవహిస్తోంది. సీరోలు మండల కేంద్రానికి రాకపోకలు నిలిచిపోయాయి. సీరోలు తహసీల్దార్ పున్నంచందర్ మొండివాగును పరిశీలించారు. మొండి వాగు వరద ఉధృతికి వాగు పక్కన నాట్లు వేసిన వరి పొలాలు నీట మునిగిపోయాయి.

### వీహెచ్‌పీఎస్ ఆవిర్భావ వేడుకలు

గూడూరు/కేసముద్రం/బయ్యారం: వీహెచ్‌పీఎస్ ఆవిర్భావ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సంఘం జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి, ఎంఎస్పీ రాష్ట్ర నాయకుడు పాశం సాంబయ్యమాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెపాక శంకర్, మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజు, నిమ్మల లింగయ్య భిక్షపతి పాల్గొన్నారు.

### రాష్ట్ర స్థాయి టీఎల్‌ఎం మేళాకు ఎంపిక

తొర్రూరు రూరల్: రాష్ట్ర స్థాయి టీఎల్‌ఎం మేళాకు మండలంలోని చింతలపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు కొంగ రాధిక ఎంపికయ్యారు. తాజాగా మహబూబాబాద్‌లో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్స్ (టీఎల్‌ఎం) జిల్లా స్థాయి మేళా నిర్వహించారు. ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

### జాగ్రత్తలు తీసుకోవాలి

కురవి: వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసుకున్న మండపాల నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కురవి ట్రాన్స్‌కో ఏఈ శారద నిర్వాహకులకు నోటీసులను గురువారం అందజేశారు. మండపాలకు ఇనుప కడ్డీలున్న చోట ప్లాస్టిక్ పైపులను అమర్చాలని తెలిపారు. ఆమె వెంట విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా వినాయకచవితి వేడుకలు

జిల్లా వ్యాప్తంగా బుధవారం వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. గ్రామాల్లోని యువకులు గణనాథులను తీసుకువచ్చి మండపాల్లో అందంగా అలంకరించి ప్రతిష్ఠించారు. గురువారం మండపాల్లో గణనాథుడికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

- సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్ మండలంలోని జంగిలిగొండ గ్రామంలో..



మరిపెడ ఆర్ఎస్ ప్లాజా వీధిలో పూజలో పాల్గొన్న భక్తులు



మరిపెడ రామాలయంలో..



కురవి గొల్లగుట్ట బజార్‌లో..



కేసముద్రంవిలేజ్‌లో బస్టాండ్ సెంటర్‌లో..



నర్సింహులపేటలో పాత జీపీ సమీపంలో..



గూడూరులో..



గంగారం: పూజలో పాల్గొన్న భక్తులు



డోర్నకల్‌లో వినాయకుడికి పూజలు



చిన్నగూడూరు: జయ్యారంలో..



కొత్తగూడ: మండల కేంద్రంలో..



మహబూబాబాద్ రూరల్: గోమయ గణపతికి పూజలు



బయ్యారంలోని శివాలయంలో పూజలు

### చెరువుల పరిశీలన

కేసముద్రం: గణేశ్ నిమజ్జన కార్యక్రమంలో భాగంగా ముందస్తుగా కేసముద్రం మున్సిపాలిటీ పరిధి కేసముద్రంస్టేషన్, కేసముద్రంవిలేజ్ పెద్ద చెరువులను, వెంకటగిరి గ్రామ చెరువు, ఇనుగుర్తి మండల కేంద్రంలోని చెరువులను, చుట్టు పక్కల పరిసరాలను మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య అధికారులతో కలిసి గురువారం సందర్శించి, పరిశీలించారు. తహసీల్దార్ వివేక్, ఎంపీడీఓ క్రాంతి, ఎస్సై మురళీధర్‌రాజు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

### ప్రమాణ స్వీకారం

మహబూబాబాద్: రోటరీ క్లబ్ అంటేనే సమాజ బంధువు అని సేవలను మరింత విస్తృతం చేయాలని రోటరీ క్లబ్ డిస్ట్రిక్ అసిస్టెంట్ గవర్నర్ ఎస్.నరేష్, కురవి దేవస్థానం చైర్మన్ కోర్ని రవీందర్‌రెడ్డి, టౌన్ సీఐ మహేందర్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో గురువారం రోటరీ క్లబ్ మానుకోట నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. అధ్యక్షుడిగా కిశోర్‌కుమార్, కోశాధికారిగా శంతన్ రామరాజు, కార్యదర్శిగా జంగాల విజయ్‌కుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపకులు మాలె నాగేశ్వర్‌రావు, వద్దుల సురేందర్‌రెడ్డి, గూడూర్ నాగేశ్వర్‌రావు, నగేష్, బిక్కి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

### క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్

డోర్నకల్: బాలికలు క్రీడల్లో రాణించి బంగారు భవిష్యత్ పొందవచ్చని డిప్యూటీ స్పీకర్ రాంచంద్రునాయక్ తెలిపారు. స్థానిక మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థిని కె.శృతి ఇటీవల షిర్డీలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో రాణించింది. గురువారం డిప్యూటీ స్పీకర్ బాలికను సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రిజ్వానా, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్‌యాదవ్, పట్టణ అధ్యక్షుడు కాలా సమేర్‌చంద్‌జైన్, తదితరులు పాల్గొన్నారు.

### డీసీఓకు వినతి

మహబూబాబాద్ రూరల్: సీరోలు మండలం కందికొండ స్టేజీ వద్ద యూరియా విక్రయ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా సహకార అధికారి వెంకటేశ్వర్లుకు సీరోలు కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు మలిశెట్టి వేణు గురువారం వినతిపత్రం అందజేశారు.

# నియోజకవర్గ అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్



స్థల నక్షాను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్: మానుకోట నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నానని, బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో వందల ఎకరాల భూములు కబ్జాకు గురయ్యాయని ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, మల్యాల ఉద్యాన కళాశాల ఏర్పాటుపై ఎమ్మెల్యే గురువారం పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత పదేళ్లలో బీఆర్‌ఎస్ పాలనలో యువత విద్య, ఉపాధి కోసం వలసబాట పట్టారని విమర్శించారు. ఒక్క నిరుద్యోగికి కూడా ఉపాధి అవకాశాలు కల్పించాలని నియోజకవర్గ పరిధిలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు 200ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించామన్నారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్రానికి నివేదిక అందించనున్నట్లు తెలిపారు. ఐదువేల ఎకరాలకుపైగా ప్రభుత్వ భూమి ఉండాల్సి ఉండగా గత ప్రభుత్వంలో కబ్జాకు గురైందన్నారు. మల్యాల గ్రామంలోనే ఉద్యాన కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఖలీల్, బండారు వెంకన్న, ఎడ్ల రమేష్, పద్మం ప్రవీణ్ కుమార్, అవుల వెంకన్న, వేల్పుల శేఖర్, బెల్లి ముత్తయ్య, మహబూబ్ పాషా, లలావత్ రమేష్, తప్పెట్ల వెంకన్న, సీరుటి లక్ష్మినారాయణ, తహసీల్దార్ చంద్రరాజేశ్వర్ రావు, ఆర్ఐ ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

**సోమ్లాతండాలో డీటీఆర్ ప్రారంభం**

మండలంలోని సోమ్లాతండాలో 15 కేవీ లైటింగ్ డీటీఆర్ ను ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎలక్ట్రికల్ డివిజనల్ ఇంజనీర్ పెరమళ్లపల్లి విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ ఇస్లావత్ బాలాజీనాయక్, ఏడీఈ ప్రశాంత్, రూరల్ ఏఈ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# రోడ్డు ఆక్రమించి ఇంటి నిర్మాణం



ఆందోళన చేస్తున్న కాలనీవాసులు

దంతాలపల్లి: మండలంలోని బీరిశెట్టి గూడెం గ్రామంలో 20ఫీట్ల రోడ్డును ఆక్రమించి నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని ఆపాలని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఎస్సీ కాలనీవాసులు గురువారం ఆందోళన చేశారు. అనంతరం ఎంపీడీఓ విజయకు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ మిడుతపల్లి వెంకన్న మాట్లాడుతూ.. గ్రామంలోని ఎస్సీ కాలనీకి వెళ్లేందుకు 20ఫీట్ల రోడ్డు ఉందన్నారు. ఆ రోడ్డును గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన ఇంటి స్థలంలోపాటు ఆ బాటను అక్రమంగా తన పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని తెలిపాడు. ఆ స్థలంలో ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేస్తున్నాడని పేర్కొన్నాడు. సదరు వ్యక్తి చర్య తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు రాజేందర్, గోపయ్య, చంద్రయ్య, మంద వెంకన్న పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

పెద్దవంగర: మండలంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థి కిన్నెర బాలాజీ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈనెల 30 నుంచి 31వరకు పాలమూరు యూనివర్సిటీలో జరుగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అర్హత సాధించినట్లు ఫిజికల్ డైరెక్టర్ కంచెర్ల ప్రభాకర్ తెలిపారు. విద్యార్థిని ఎంఈఓ బుదారపు శ్రీనివాస్, ఉపాధ్యాయులు అభినందించారు.

### గ్యాస్‌సిలిండర్ పేలి ఇల్లు ధ్వంసం

రూ.2లక్షలకు పైగా ఆస్తినష్టం

కేసముద్రం: ప్రమాదవశాత్తు ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు దగ్ధమైన సంఘటన మండలంలోని ఇంటికన్నె గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పుట్టబంతి వెంకటమ్మ, ఆమె కుమారుడు వీరన్న, కోడలు రజిత కూలీ పనులకు వెళ్తూ జీవిస్తుంటారు. ఇంట్లో ఎవరు లేని సమయంలో మధ్యాహ్నం ఒక్కసారిగా గ్యాస్ సిలిండర్ పేలి, ఇల్లు దగ్ధమైంది. ఇంట్లో ఎవరు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. సుమారు రూ.2లక్షలకు పైగా ఆస్తినష్టం వాటిల్లినట్లు బాధితులు తెలిపారు. కాగా సంఘటన స్థలాన్ని రెవెన్యూ అధికారులు, పోలీసులు పరిశీలించారు.

# త్వరలో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్

- డిప్యూటీ స్పీకర్ రాంచంద్రునాయక్
- పలువురికి కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న రాంచంద్రునాయక్

డోర్నకల్: డోర్నకల్: సెప్టెంబర్ రెండోవారం తరువాత వర్షాలు ఆగితే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశాలు ఉన్నాయని డిప్యూటీ స్పీకర్ రాంచంద్రునాయక్ పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం 22మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం వివిధ శాఖల అధికారుల సమక్షంలో గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై సమీక్ష నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తలతో శ్రమదానం నిర్వహించి, శుభ్రం చేయాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఇమ్మానియల్, ఎంపీడీఓ శ్రీనివాసనాయక్, ఇరిగేషన్ డీఈ భద్రునాయక్, మున్సిపల్ కమిషనర్ నిరంజన్, ఏఈ కిరణ్, ఎస్సై గడ్డం ఉమ, సీడీపీఓ లక్ష్మి, నాయకులు బత్తుల శ్రీనివాస్‌యాదవ్, మాదా శ్రీనివాస్, తాళ్లూరి హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షిప్త సమాచారం

**యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పవన్‌కల్యాణ్**



కేసముద్రం/మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ నియోజకవర్గ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా కేసముద్రం మున్సిపాలిటీ పరిధి సబ్‌స్టేషన్‌తండాకు చెందిన బాదావత్ పవన్ కల్యాణ్ నియామకం అయ్యాడు. ఈ మేరకు గురువారం జిల్లా కేంద్రంలోని అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మురళీనాయక్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సురేష్‌నాయక్ చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

**జేఈఈ మెయిన్స్‌లో 3వ ర్యాంకు**



గూడూరు: జేఈఈ మెయిన్స్‌లో గూడూరు మండలం మారుమూల ఏజెన్సీ గ్రామం రాజనపల్లికి చెందిన గట్టి మౌలశ్రీ 99.87 శాతం మార్కులు సాధించి, ఎస్టీ కోటాలో 3వ ర్యాంకు, సీఆర్ఎల్‌లో 16వ ర్యాంకు సాధించింది.

**లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి**

మహబూబాబాద్: లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండి పలు జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ అన్నారు. మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని స్నేహనగర్, ఆర్టీసీ కాలనీ, రామన్న పేట కాలనీ, గుండ్ల కుంటకాలనీ, బందం చెరువులో ఉన్న లోతట్టు ప్రాంతాలను గురువారం టౌన్ సీఐ మహేందర్ రెడ్డి, మున్సిపల్ డీఈ సీహెచ్ ఉపేందర్‌తో కలిసి కమిషనర్ పరిశీలించారు.

**దస్ లక్షణ్ పర్వ్ వేడుకలు ప్రారంభం**

డోర్నకల్: స్థానిక ఆదినాథ్ భగవాన్ మందిర్‌లో గురువారం జైనులు దస్ లక్షణ్ పర్వ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించిన అనంతరం అభిషేకాలు నిర్వహించారు.

**వీల్‌చైర్ బహూకరణ**

మహబూబాబాద్ రూరల్: మండలంలోని కంబాలపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడు చొగాని శ్రీనివాస్‌కు గురువారం హోప్ స్టెప్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీల్‌చైర్ బహూకరించారు. కార్యక్రమంలో జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం గిరిజ, హోప్ స్టెప్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు నాగవెల్లి శ్రీనివాస్, సభ్యులు పాల్గొన్నారు.

**బ్రిడ్జి నిర్మించడంలో పాలకులు విఫలం**

గార్ల: పాకాల ఏటిపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మించడంలో పాలకులు విఫలమయ్యారని సీపీఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కట్టెబోయిన శ్రీనివాసరావు ఆరోపించారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రభుత్వం నిధుల మంజూరు చేయాలని డిమాండ్ చేశాడు.

**పెండింగ్ కమీషన్ తక్షణమే చెల్లించాలి**

మరిపెడ రూరల్: రేషన్ డీలర్లకు రావాల్సిన 5నెలల పెండింగ్ కమీషన్ తక్షణమే డీలర్లకు చెల్లించాలని మండల రేషన్ డీలర్ల అధ్యక్ష, కార్యదర్శులు అనంతగిరి వెంకన్న, గంధం భద్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం తహసీల్దార్ కృష్ణవేణికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.

**మహిళ రక్షణే షీటీం లక్ష్యం**

మహబూబాబాద్ అర్బన్: బాలికల, మహిళ రక్షణ భద్రతే షీటీం లక్ష్యంగా పనిచేస్తుందని మహిళ షీటీం ఎస్సై సునంద అన్నారు. జిల్లా కేంద్రంలోని ట్రైబల్ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం విద్యార్థినీలకు అవగాహన కల్పించారు.

**యూరియాను విడుదల చేయాలి**

డోర్నకల్: కేంద్ర ప్రభుత్వం నిలిపిన తొమ్మిది లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను వెంటనే విడుదల చేయాలని సీపీఎం మండల కార్యదర్శి ఉప్పనపల్లి శ్రీనివాస్ కోరారు. మండలంలోని గొల్లచర్లలో గురువారం ఆయన మాట్లాడారు. రైతుల అవసరాలకు సరిపడా యూరియాను పంపిణీ చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కొదండ్ల సైదులు, పెంటిక వెంకట్రాములు, బొల్లగాని వీరలక్ష్మి పాల్గొన్నారు.

**రైతన్నలకు తప్పని యూరియా కష్టాలు**



మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం వద్ద రైతులు గురువారం తెల్లవారుజామున వచ్చి యూరియా కోసం క్యూలో గంటలు తరబడి వేచి ఉన్నారు.

**గణపతి విగ్రహాన్ని కొనుగోలు చేసి అందజేసిన ముస్లిం**

దంతాలపల్లి: గణపతి నవరాత్రి ఉత్సవాలకు నిలువెత్తు నిదర్శనంగా రహీం నిలిచాడు. మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామంలోని బస్టాండ్ బజార్‌లో గణపతి ఉత్సవాలకు ముస్లిం అయిన రహీం స్వయంగా రూ.10వేలతో వినాయకుడి విగ్రహం కొనుగోలు చేసి ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేశాడు.

## క్రైం కార్నర్..

**కేసు నమోదు**

కొత్తగూడ: ఆదివాసీ మహిళపై దాడి చేసిన వ్యక్తిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజ్‌కుమార్ గురవారం తెలిపారు. మండలకేంద్రంలోని జీఎల్ నగర్‌కు చెందిన పాష అదే వీధికి చెందిన ఆదివాసీ మహిళను దుర్భాషలాడుతూ దాడి చేసి కొట్టాడన్నారు. బాధిత మహిళ ఫిర్యాదు మేరకు అట్రాసిటి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

**మహిళను గాయపరిచిన యువకుడిపై..**

మహబూబాబాద్ రూరల్: ఓ మహిళపై అసభ్యకరంగా ప్రవర్తించి, గాయపరిచిన వ్యక్తిపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మహబూబాబాద్ టౌన్ సీఐ గట్ల మహేందర్ రెడ్డి గురువారం తెలిపారు. ఓ మహిళ తన భర్తకి వైద్య చికిత్స నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి వచ్చింది. సదరు మహిళపై నందినగర్ కాలనీకి చెందిన యువకుడు ఉప్పరి నవీన్ ఆమె చెయ్యి పట్టిలాగి తన కోరిక తీర్చాలని అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఆ యువకుడి నుంచి విడిపించుకోవడానికి ఆ మహిళ ప్రయత్నించగా యువకుడు రాయితో ఆమె తలపై కొట్టి గాయపరిచాడు. దీంతో ఆ మహిళ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఉప్పరి నవీన్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

**యువతితో అసభ్యకర ప్రవర్తనపై..**

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ పట్టణ పరిధిలోని ఓ యువతి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఓ యువకుడు, అతడికి సహకరించిన మరో యువకుడిపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని టౌన్ సీఐ గట్ల మహేందర్ రెడ్డి గురువారం తెలిపారు. ఓ యువతితో గతంలో ఉన్న పరిచయాన్ని ఆసరాగా చేసుకుని ఓ యువకుడు ఆమె ఇంటికి వచ్చి తన వెంట రావాలని అసభ్యకరపదజాలంతో దూషించి ఇబ్బంది పెట్టాడు. ఆ విషయాన్ని గమనించిన యువతి అన్న అడ్డువచ్చి అడుగగా అతడిని కొట్టాడు. దీంతో బాధిత యువతి ఫిర్యాదు చేయగా గుండ్లకుంటకాలనీకి చెందిన పుచ్చకాయల విశాల్, అతడికి సహకరించిన పుచ్చకాయల బన్నీపై కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు.

**బాలికలపై కేసు నమోదు**

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బాలసదనం నుంచి పారిపోయిన నలుగురు బాలికలపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని టౌన్ సీఐ గట్ల మహేందర్ రెడ్డి గురువారం తెలిపారు. బాలసదనంలో వివిధ కేసుల్లో కౌన్సెలింగ్ కోసం అప్పజెప్పిన బాలికలు బుధవారం రాత్రి 11 గంటల సమయంలో నైట్ డ్యూటీలో ఉన్న అటెండర్ జయమ్మను తిట్టి, చేతులతో కొట్టి, రూం తాళం, మెయిన్ గేట్ తాళాలు, ఆమె సెల్ ఫోన్ లాక్కొని పారిపోయారన్నారు. బాలసదనం సూపరింటెండెంట్ గూడూరు ధనలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా నలుగురు బాలికలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

### గుర్తు తెలియని మృతదేహాల లభ్యం

డోర్నకల్: గార్ల, డోర్నకల్ రైల్వేస్టేషన్ల మధ్య గుర్తు తెలియని మృతదేహాన్ని డోర్నకల్ జీఆర్పీ పోలీసులు గుర్తించారు. డోర్నకల్ జీఆర్పీ ఎస్సై సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. గార్ల, డోర్నకల్ రైల్వేస్టేషన్ల మధ్య కిలోమీటర్ నంబర్ 458/12-14 వద్ద గౌన్‌లైన్ రైలు పట్టాల పక్కన 40 నుంచి 45సంవత్సరాల మధ్య వయసు కలిగిన వ్యక్తి మృతదేహాన్ని గుర్తించినట్లు తెలిపారు. మృతుడు బ్లాకలర్ హాఫ్ హ్యాండ్స్ టీషర్ట్, బ్లూ కలర్ జీన్స్ ప్యాంట్ ధరించి ఉన్నాడని తెలిపారు. మహబూబాబాద్ స్టేషన్ మాస్టర్ కె.భాస్కర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచామన్నారు. అలాగే హబూబాబాద్, గుండ్రాతిమడుగు రైల్వేస్టేషన్ల మధ్య డౌన్‌లైన్‌లో కిలోమీటర్ నంబర్ 440/24-26 వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని గుర్తించినట్లు జీఆర్పీ ఎస్సై తెలిపారు. మృతదేహం పూర్తిగా కుళ్లిన స్థితిలో ఉందన్నారు. ఆచూకీ తెలిసిన వారు 87126 58602 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

### మరిపెడ వాసి ఖమ్మం జిల్లాలో ఆత్మహత్య

మరిపెడ రూరల్: మానసికంగా ఇబ్బంది పడుతున్నాడని వైద్యం చేయించేందుకు వెళ్తుంతుండగా మార్గమధ్యలో ఆకేరు వాగులో దూకి ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. రెండు రోజుల తర్వాత మృతదేహం లభ్యం కాగా, ఈ సంఘటన ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం మండలంల రాకాసితండా ఆకేరు వాగు బ్రిడ్జి వద్ద మంగళవారం చోటుచేసుకుంది. మండలంలోని వీరారం గ్రామానికి చెందిన చిదుముల మునేష్ (25) మతిస్థిమితం సరిగా లేక ఇబ్బంది పడుతున్నాడు. మంగళవారం రాత్రి సోదరుడు ఉప్పలయ్య, తల్లి ఆదమ్మలు కలిసి ఆటోలో ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం మండలం చిలక్కొయ్యలపాడులోని ఓ భూత వైద్యుడి వద్దకు మునేష్‌ను తీసుకెళ్తున్నారు. ఈ క్రమంలో ఆటో ఆకేరు వంతెన సమీపంలో బురదలో ఇరుక్కుంది. ఈ సమయంలో మునేష్ ఒక్కసారిగా పరుగుపెట్టి వంతెనపై నుంచి ఆకేరు వాగులో దూకాడు. తమ కళ్ల ముందే కొడుకు వాగులో దూకి ఆత్మహత్య చేసుకోవడంతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.